జాతీయ దినపత్రిక

Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :156 పేజీలు 8 వెల : 5 బుధవారం 01 ఏప్రిల్ 2026






## 2నుంచి గ్రామసభల నిర్వహణ

**కొత్త పథకాలపై ప్రజలకు అవగాహన**

**కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**

# వైసిపి వలసదారులపట్ల అప్రమత్తం

**అవసరం కోసం వచ్చే అవకాశవాదులతో జాగ్రత్త**

**పార్టీలో కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు**

**పార్టీ శ్రేణులకు మంత్రి లోకేశ్ హెచ్చరిక**



అమరావతి: వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నామని.. అవసరం కోసం వచ్చే అవకాశవాదులు పార్టీలో కొనసాగుతారనే గ్యారంటీ లేదన్నారు. కష్ట సమయంలోనూ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కార్యకర్తలకే ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. వైసీపీ నుంచి వచ్చే వారిని చేర్చుకునే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తూ.. చర్చించి నిర్ణయం తీసుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. మంగళవారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు.. అందుకనుగుణంగా శ్రేణుల్ని సిద్ధం చేయాల్సి ఉందన్నారు. యాక్టీవ్ కావాలంటూ జిల్లా పార్టీ అధ్యక్షులకు సూచించారు. యూనిట్, బూత్‌లను బలోపేతం చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశాలు నిర్వహిస్తూ కష్టపడే పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. పార్టీనే సుప్రీమ్ అనేది ఎమ్మెల్యేలకు సైతం స్పష్టం కావాలన్నారు. వైసీపీ అహంకార ధోరణి వల్ల 151 సీట్లు 11 అయ్యాయని పేర్కొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఓర్పు, సహనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ప్రతి బూత్‌కు వెళ్లడం ద్వారా 1985 తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ విజయం సాధించిందని వివరించారు. రెవెన్యూ విషయాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఎంత మాత్రం ఉండకూడదని వివరించారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాలు, పెట్టుబడిదారుల్ని బెదిరించే వ్యవహారాల్లో ఎమ్మెల్యేల పాత్ర ఉంటే పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని కుండబద్దలు కొట్టారు. పార్టీ బీ ఫామ్ ఇస్తేనే వాళ్లు మళ్లీ ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తారనే విషయం గుర్తుంచుకోవాలంటూ వారికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు తీరు పార్టీకి నష్టం చేసేలా ఉంటే ఉపేక్షించేందుకు అధినేత సీఎం చంద్రబాబు సిద్ధంగా లేరని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెండింగ్ నామినేటెడ్ పదవులన్నీ ప్రాధాన్యత క్రమంలో త్వరగా పూర్తి చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సమన్వయకర్తలు భూమిరెడ్డి, బీదా రవిచంద్ర, సుజయ్ కృష్ణ రంగారావు, దామచర్ల సత్య, దీపక్ రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి, వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశర చేశారు. ఒక వ్యవస్థలా టీడీపీని తీర్చిదిద్దుదామన్నారు. వినే నాయకుడు చంద్రబాబు ఉండటం మన అదృష్టమని చెప్పారు. మీరంతా తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నాయకులని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ యూనివర్సిటీ లాంటిదని అభివర్ణించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రెండో ముఖ్యమంత్రి తెలుగుదేశం ప్రొడక్ట్ అని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. నాయకులను తయారు చేసే కార్ఖానా టీడీపీ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిరంతరం మారుతూ వచ్చిందని చెప్పారు. గ్రామ స్థాయి నాయకుడు బాగా పని చేస్తే వారిని గుర్తించి పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టాల్సి ఉందన్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని క్లస్టర్ ఇంచార్జ్‌లకు స్పష్టం చేశారు. చంద్రబాబే మన అధినేత అని తెలిపారు. మనందరం కార్యకర్తలమని పేర్కొన్నారు. ఆయనే మన సేనాధిపతి అని.. మనం సైనికులమని.. దీనిని ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని మంత్రి లోకేశ్ సూచించారు. జగన్ రెడ్డి క్రెడిట్ చోరీ డిజార్డర్(సీసీడీ) వ్యాధితో బాధపడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్, విశాఖలో డేటా సెంటర్, అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, భోగాపురం విమానాశ్రయం, బల్క్ డ్రగ్ పార్క్ వంటి పరిశ్రమలు తానే తెచ్చానంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి లోకేశ్ మండిపడ్డారు. ఆ జబ్బు నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు వంటిదని నారా లోకేశ్ ఈ సందర్భంగా చమత్కరించారు. అందుకే పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తున్నామని చెప్పారు. పార్టీ వల్లే మనకు ఈ గౌరవం లభిస్తోందన్నారు. మనం ఈ స్థాయిలో ఉన్నామంటే చంద్రబాబు కృషే కారణమని.. కలిసికట్టుగా పనిచేయాలంటూ శ్రేణులకు మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.



## లోక్‌సభ ముందుకు అమరావతి బిల్లు

**నేడు లేదా రేపు సభలోకి వచ్చే అవకాశం**

అమరావతి:రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు బుధవారం లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టనుంది. లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశం ఉంది. లేదంటే ఏప్రిల్ 2 పార్లమెంట్ ఉభయసభల్లోనూ ఆమోదం పొందవచ్చని తెలుస్తోంది. కేంద్ర హోంశాఖ అధికారులు ఈ బిల్లును లోక్‌సభ బిజినెస్ జాబితాలో చేర్చారు. ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు పేరుతో కేంద్రం ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ 2కి సవరణలు చేస్తున్నట్లు బిల్లులో కేంద్రం స్పష్టం చేసింది. సబ్ సెక్షన్ 2లో అమరావతి ఏపీ రాజధానిగా ఏర్పడిందని కేంద్రం పేర్కొంది. ఏపీ సీఆర్డీఏ చట్టంలోని క్యాపిటల్ ఏరియాలో అమరావతి ఏర్పడుతుందని అధికారులు వివరించారు. ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లును ఏపీ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిన విషయం తెలిసిందే.

## ఒకేసారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు




**గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం**

**డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష**

**సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దని సూచన**

విజయవాడ: వదంతుల కారణంగా ఒకే సారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు కావడంతో ఇబ్బందులు తలెత్తాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంతో అనేక వదంతుల కారణంగా ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటూ ఆదేశాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎల్.పి.జి వినియోగదారులను పి.ఎన్.జి వైపు మళ్లించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం గ్యాస్, ఆయిల్ డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహన్ సమావేశమయ్యారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సరఫరా విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. డొమెస్టిక్ గ్యాస్‌కు సంబంధించి 16 ఏజెన్సీల నుంచి డెలివరీ విషయంలో జాప్యం జరుగుతుందని వివరించారు. ఈ సమస్యలను వెంటనే నివారించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేసే 146 గ్యాస్ ఏజెన్సీలపై సెక్షన్ 6 ఏ కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. అందుకు సంబంధించి 4 వేలకుపైగా గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతిరోజూ మాట్లాడి గ్యాస్ కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నుంచి కమర్షియల్ గ్యాస్ వినియోగానికి 70 శాతం వరకు సరఫరా చేసేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. గృహ వినియోగానికి నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల తర్వాత గ్యాస్ బుక్ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజీల్ నిల్వలపై ఇప్పటికే సమీక్షించామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ పుష్కలంగా ఉందని తెలిపారు. 7,900 లీటర్ల పెట్రోల్, 20 వేల లీటర్ల డీజిల్ మనకు రోజు వారీ అవసరంగా ఉందని చెప్పారు. ఈ సమస్య వచ్చిన తర్వాత డీజిల్ 8 శాతం, పెట్రోల్ 2.5 శాతం వినియోగం పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎటువంటి కొరత లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ఏజెన్సీలు, గోడౌన్ల వద్దకు వెళ్లి హడావుడి చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్న అనంతరం వన్ టైమ్ పాస్వర్డ్ ద్వారానే గ్యాస్ డెలివరీ జరుగుతుందని స్పష్టం చేశారు. గల్ఫ్‌లో యుద్ధం కారణంగా ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమర్షియల్ గ్యాస్ వినియోగించే వారు జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ విషయంలో హోటల్స్, రెస్టారెంట్లు, ఆసుపత్రుల వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 17 రోజుల వరకు ఎటువంటి ఇబ్బంది లేనంతగా గ్యాస్, ఆయిల్ నిల్వలు ఉన్నాయన్నారు. ఎల్.పి.జి, పెట్రోల్, డీజీల్‌పై ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రోజుకు 2.30 లక్షల నుంచి ఎల్.పి.జి గ్యాస్ పంపిణీ 2.70 లక్షలకు పెరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. గ్యాస్ పైప్ లైన్ అవకాశమున్న ప్రాంతాలలో.. ఎల్.పి.జి నుంచి పైపుడ్ నాచురల్ గ్యాస్‌కు మారాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. మూడు నెలల్లో లక్ష మంది వినియోగదారులకు ఈ పైపుడ్ న్యాచురల్ గ్యాస్ వైపు తీసుకువస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దీపం పథకం కింద ఉన్న వారికి అవగాహన కల్పించి పి.ఎన్.జి వైపు మారేలా చేస్తామన్నారు.

# అమరావతిపై కేంద్రం చట్టం



**దీనిని సగర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**వైకాపా దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి**

**పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు**

అమరావతి: అమరావతిని రాజధానిగా చేస్తూ కేంద్రం చట్టం చేస్తోందని.. దీనిని ప్రజల్లోకి సగర్వంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమరావతిలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో.. మూడు ముక్కలాటలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. దాంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనుకంజ వేశారన్నారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే.. ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని పేర్కొన్నారు. రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలంటూ టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని స్పష్టం చేశారు. నేరచరిత్ర ఉన్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రేణులకు హితవు పలికారు. పార్టీలోని కార్యకర్తల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలంటూ ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యకర్తలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల నుంచి గ్టటెక్కిస్తున్నామని వివరించారు. ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ఎ÷–లాంట్‌కు సైతం శంకుస్థాపన చేశామని చెప్పారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారు.ద

. నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని అందించిందని చెప్పారు. మిగులు నీళ్లను రాయలసీమకు అందిస్తున్నామని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లకు సైతం మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పూడ్చే పనులు కూడా చేపట్టామని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు తెచ్చామన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవులు కేటాయించి నాయకత్వాన్ని పెంచుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మగ్గాలు ఉన్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్న చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !



ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్డిఏ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది.

ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా

తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి.

నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి.

## హర్మ్యూజ్పై ఇరాన్ పట్టుబిగింపు

ఇక్కడి న ఉంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్ ఒక్కో ట్యాంకర్పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్




టెహ్రాన్: చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మ్యూజ్ మేనేజ్మెంట్ ప్రణాళికకు గ్రీన్సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మ్యూజ్పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మ్యూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ

## నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షం

### తడిసి ముద్దయిన వరి, పసుపు పంటలు



నిజామాబాద్: జిల్లాలో సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, మామిడి పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు తెలుస్తోంది. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో వరి కోతలు చురుగ్గా సాగుతున్నాయి. చేతికి వచ్చిన ధాన్యాన్ని ఆరబోయగా తడిసి ముద్దవ్వడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కోటగిరి, పోతంగల్, బోధన్, ఎడపల్లి ధర్పల్లి, సిరికొండ మండలాల్లో కోతకు వచ్చిన వరి నేల వాలింది. జుక్కల్, బిచ్కుంద నిజాంసాగర్ మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో అకాల వానలు పసుపు రైతులను ఇబ్బందికి గురిచేసింది. పసుపు అమ్మేందుకు వచ్చిన రైతులకు నష్టం వాటిల్లింది. ఒకట్రెండు రోజుల్లో పసుపును అమ్మేందుకు రైతులు సిద్ధమవుతుండగా పసుపు కుప్పలు వరద నీళ్లలో మునిగిపోయాయి. ఇదిలావుంటే ఇంకా కొన్నిచోట్ల పంటలు కోతకు రాలేదు. విద్యుత్ సరఫరా సరిగా ఉండడం లేదని పలువురు రైతులు వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. ఒకవైపు రాత్రిపూట కరెంట్ సరఫరా చేస్తుండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతుంటే, మరో వైపు పగటిపూట లో వోల్టేజీ కారణంగా ప్రజలు సతమతమవుతున్నారు. ప్రస్తుతం ఎండలు ముదిరిన తరుణంలో నిరంతర కరెంట్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. గతంలో సుమారు 18 గంటల వరకు త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేసే వారు. అయితే, ఇప్పుడది 12 గంటల నుంచి 16 గంటల్లోపే పరిమితం కావడం, మరోవైపు సాంకేతిక కారణాల వల్ల సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండడం సాగుకు ఇబ్బందికరంగా మారిందని రైతులు వాపోతున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు కరెంట్ ఇస్తుండడంతో నిద్ర కరువవుతున్నదని చెబుతున్నారు.

## హైదరాబాద్లో జయలలిత ఇల్లు సీజ్

ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు



హైదరాబాద్: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్గా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్

# ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక

ఒంటిమిట్ట: ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి.





బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# సభ్యత్వంలో రికార్డుల మోత జనసేన పార్టీ శిరివెళ్ల మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్.

**ఉదయం ప్రతినిధి శిరివెళ్ల**



శిరివెళ్ల :- జనసేన పార్టీ మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రికార్డుల మొత్తం మోగించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు మండల కన్వీనర్ గా ఉంటూ పార్టీ అభివృద్ధికి నరేంద్ర యాదవ్ విశేష కృషి చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎన్ని కష్టాలు ఎదురైనా జనసేన పార్టీ సుప్రీం లీడర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొనిదెల పవన్ కళ్యాణ్ గారిపై ఉన్నటువంటి అపారమైన అభిమానాన్ని చాటుకుంటూ ప్రజల్లో పార్టీని విస్తృత పరిచేందుకు నరేంద్ర యాదవ్ విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా ఆళ్లగడ్డ నియోజకవర్గం లోనే అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేసి రికార్డుల మోత మోగించారు. నంద్యాల జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ మూడవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారు మరియు కొణిదెల నాగేంద్ర బాబు గారు మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు ఇరిగెల బ్రదర్స్ నుండి ప్రత్యేక అభినందనలు అందుకున్నారు.గత ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో భారీ విజయం సాధించిన జనసేన పార్టీ..అధికారంలో నేడు కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తూ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. శిరివెళ్ల మండల వ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ సిద్ధాంతాలను సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని విలేఖరులతో పేర్కొన్నారు.

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తున్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్దతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా
తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# హర్మూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

ఇక్కడి న ఉంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్
ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్
టెహ్రాన్,మా÷-చి చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ
దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

# భూసమస్యల పరిష్కారంలో నాణ్యత పెంచి ప్రజా సంతృప్తిని మెరుగుపరచాలి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**

**నంద్యాల, మార్చి 31 :- ఉదయం ప్రతినిధి**



జిల్లాలో భూసంబంధిత సమస్యలను నాణ్యతతో, పారదర్శకంగా పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతిలోని భూపరిపాలన ప్రధాన కార్యాలయం నుంచి భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూసంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా నుంచి ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, సర్వే ఏడీ శ్రీరాం మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల సమగ్ర పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే పరిష్కరించిన భూసంబంధిత అర్జీలపై లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను సేకరించి, వారి సంతృప్తి స్థాయిని అంచనా వేయాలని సూచించారు. ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తమైతే, వాటిని మరింత సమర్థవంతంగా పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న 'రెవెన్యూ క్లినిక్' ద్వారా ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలను మెరుగుపరచాలని సూచించారు.అంతకుముందు భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, ఐవిఆర్ఎస్ (×ω=హా) ద్వారా పొందుతున్న ప్రజా స్పందనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన అభిప్రాయాలను విశ్లేషించి సేవల నాణ్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# ఉజ్జయినిలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు

**ఉదయం ప్రతినిధి**



ఉజ్జయినిలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని క్షిప్రానది ఒడ్డున ఉన్న అత్యంత పురాతనమైన, పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం ఉజ్జయినిలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉజ్జయిని మహాకాలేశ్వరునికి, మహంకాళి అమ్మవార్లకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు విశేష పూజలు చేశారు. ఇక్కడ ప్రతి 12 ఏళ్లకు కుంభమేళా (సింహస్థ) జరుగుతుందని. ఉజ్జయిని చారిత్రాత్మక కేంద్రం, మోక్షదాయిని నగరమని పిలువబడుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు అన్నారు.

# శ్రీ జోగులాంబ సమేత శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ధ్వజ ప్రతిష్టాపన కార్యక్రమం





**ఉత్తేజిత ప్రతినిధి**

మిడ్తూరు మండలం చెరుకుచెర్ల గ్రామంలో శ్రీ జోగులాంబ సమేత శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ధ్వజ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా స్వామి వార్లను దర్శించుకుని నూతనంగా ఏర్పాటు చేయబోయే ధ్వజస్తంబమునకు ధాన్యమును సమర్పించి పూజాది కార్యక్రమాలలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిగారు.కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, రఘురామయ్య, సర్వోతం రెడ్డి, సుధాకర్ రెడ్డి,వంగల శివరామిరెడ్డి, శేషిరెడ్డి, స్వామిరెడ్డి, ఇద్రుస్, అయ్యన్న, చాకర్ వలి, చంద్రేష్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

## .కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**ఉదయం ప్రతినిధి**

కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు...
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ , ఢిల్లీలోని కేంద్ర మంత్రి నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా జిల్లాలో గనుల అభివృద్ధి, మౌలిక సదుపాయల కల్పనపై ఎంపీ నాగరాజు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో చర్చించారు...



జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు, రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు గారిని స్టేట్ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా గారు, జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు, ఆదోని ఎమ్మెల్యే గారు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు

# కర్నూలు కలెక్టరేట్ లో జరిగిన బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రులు నిమ్మల రామానాయుడు, టిజీ భరత్.

**మంత్రి నిమ్మల రామానాయుడు.**





రాష్ట్ర విభజన, వైసీపీ దివాలా పాలన అనంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ని చంద్రబాబు ఎలా మెరుగు పరుస్తున్నారో వివరించిన మంత్రి నిమ్మల.అభివృద్ధి సంక్షేమం 2 కళ్ళు గా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తుంది.2024 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్ మీద ఉంది.వెంటి లెటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారం తో చంద్రబాబు చక్కదిద్దుతున్నారు.విభజన సమయంలో 58 శాతం జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, కేవలం 46 శాతం మాత్రమే వనరులు దక్కాయి.నిత్యం ప్రకృతి విపత్తులు, తుఫానుల తో అల్లాడే రాష్ట్రాన్ని చంద్రబాబు మెరుగైన పాలనతో గాడి లో పెట్టారు.రాష్ట్ర విభజన కంటే గత 5 ఏళ్ళ వైసీపీ పాలనతోనే ఎక్కువ నష్టం జరిగింది.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ లు కడుతూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.గత వైసీపీ పాలనలో జీతాలు వస్తే చాలు అని ఉద్యోగులు అనుకునేవారు.నేడు ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు అందిస్తున్నాం.నాడు జగన్ మెగా డిఎస్సి అని చెప్పి యువతను మోసం చేశాడు.నేడు ఇచ్చిన మాట ప్రకారం మెదటి ఏడాదే మెగా డిఎస్సి ద్వారా 15941 టీచర్ పోస్టులు భర్తీ చేశాం.నాడు జగన్, ఇంట్లో ఒక్కరికే మేనమామ అని అమ్మఒడి అందించాడు.నేడు ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి, ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున తల్లికి వందనం ద్వారా అందిస్తున్నాం.గత 21 నెలల్లో ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం.గత 5 ఏళ్ల పాలన లో విద్యార్థులను మన రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉండేది.నేడు అమరావతి ని శాశ్వత రాజధానిగా నిర్మిస్తున్నాం.విధ్వంసమైన పోలవరం ను గాడిలో పెట్టాం.2027 నాటికి పోలవరం ను పూర్తి చేసేలా పనులు చేస్తున్నాం.జగన్ పాలన చూసి రాష్ట్రం వదిలి పారిపోయిన పారిశ్రామిక వేత్త లను, పరిశ్రమలను, ఇంక జగన్ రాడు అనే భరోసా ఇచ్చి తిరిగి తీసుకొస్తున్నాం.కర్నూలు పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పై మాస్టర్ ప్లాన్ తయారు చేయమని చంద్రబాబు ఆదేశించారు.

# అంగన్వాడి కేంద్రం ఉంది కానీ..... టీచర్లు లేరు...?

**సమయపాలనలేని....... అంగన్వాడి సెంటర్లు....?9:30 గంటలైనా తెరుచుకొని సెంటర్లు.**

**ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం. విధులకు అంగన్వాడి టీచర్లు డుమ్మా.**

**ఉదయం ప్రతినిధి సి.బెళగల్ మార్చి 31**

మండలంలో మొత్తం 58 అంగన్వాడి సెంటర్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఈ 58 అంగన్వాడి సెంటర్లను రెండు సెక్టార్లుగా విభజించి ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో నడపబడుతున్నాయి. ఇందులో సి.బెళగల్ సెక్టార్ కు సంబంధించి 28 అంగన్వాడి సెంటర్లు అలాగే కొత్తకోట సెక్టార్ కు సంబంధించి 30 అంగన్వాడి సెంటర్లు నడపబడుతున్నాయి. గ్రామాలలో నిర్వహించబడుతున్న అంగన్వాడి కేంద్రాల ముఖ్య ఉద్దేశం. పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు గర్భిణీ స్త్రీల సంరక్షణ కోసం పనిచేస్తుంది. ఈ అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రజలకు అందించే ముఖ్యమైన సేవలు పోషకాహారం, పిల్లలకు టీకాలు, ప్రీ స్కూల్ విద్యను అందించడం, ఆరోగ్య పరీక్షలు గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులకు సహాయం అందించడం. గ్రామీణ ప్రాంతాలలో చిన్నపిల్లల ఆరోగ్యం పోషణ విద్య అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్న అంగన్వాడి కేంద్రాలు ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి...? అంగన్వాడి కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల భవిష్యత్తును బలపేతం లో కీలక పాత్ర పోషిస్తున్నాయా...? అంగన్వాడి సేవలు గ్రామాలలో నిజంగా అందుతున్నాయా....? పిల్లలకు సరైన పోషకాహారం అందకపోతే వారి భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అంగన్వాడి సేవలు మరింతమెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ సి.బెళగల్ మండలంలోని కొత్తకోట సెక్టర్లో గల అంగన్వాడి కేంద్రాల్లో పనిచేయుచున్న టీచర్లు మాత్రం సమయపాలన లేకుండా తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అంగన్వాడి సెంటర్లు నడపాలి అని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా పల్ దొడ్డి, కొండాపురం, ముడుమాల, ఈ ర్లదిన్నె, సింగవరం, కొత్తకోట గ్రామాలలో అయితే ఈ అంగన్వాడి కేంద్రాల పరిస్థితి దారుణంగా ఉంది. ఈ గ్రామాలలో ఉదయం 9:30 గంటలైనా అంగన్వాడి కేంద్రాలు తెరచుకోవడం లేదు. ముఖ్యంగా సింగవరం, కొత్తకోట గ్రామాలలో ఆ యాలు ఉన్న టీచర్లు మాత్రం 11 గంటలకు మధ్యలో విధులకు హాజరవుతున్నారు. దీంతో చేసేదేమీ లేక ఆయాలు అన్ని తానై సెంటర్లను ముందుకు నడుపుతున్నారు. దీనంతటికీ ముఖ్య కారణం ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం అని స్పష్టంగా అర్థమవుతుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొన్నిచోట్ల సమయానికి అంగన్వాడి కేంద్రాలు తెరవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిల్లలకు అందాల్సిన పోషక ఆహారం ఆలస్యంగా లేదా అసలు అందకపోవడం జరుగుతుందని గ్రామాలలో స్థానికులు తెలిపారు. అంగన్వాడి కేంద్రం అంటే పిల్లలకు ఆహారం మాత్రమే కాదు వారి మొదటి పాఠశాల కూడా. అంగన్వాడి కేంద్రాలు బలపడితే దేశం బలపడుతుంది పిల్లల కడుపు నిండితే భవిష్యత్తు వెలుగుతుంది ప్రభుత్వం మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేకపోతే చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## ఒంటిమిట్ట శ్రీశ్రీ కోదండ రామస్వామి ని దర్శించుకున్న డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఒంటిమిట్ట ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ శ్రీ కోదండ రామస్వామి వారిని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్,అరవ శ్రీనివాసుల రెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, పాలకొండు రాజశేఖర్ రెడ్డి,పామూరి బాలి రెడ్డి, మాచుపల్లి కృష్ణారెడ్డి అందూరు వెంకట సుబ్బా రెడ్డి,కోటపాటి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలి.

-డీఈఓ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 6 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ మెయిన్ నందు జరగనున్న పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో తగు వసతులు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా శాఖ విద్యాశాఖాధికారి షేక్ షంషుద్దీన్ కు విజ్ఞప్తి చేసింది. కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షేక్ షంషుద్దీన్ ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున మూల్యాంకన కేంద్రంలో చలువ పందిర్లు, కూలర్లు, ఫ్యాన్లు తగినన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మంచినీటి వసతితోపాటు, మజ్జిగను కూడా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మూల్యాంకన విధులకు 58 సంవత్సరాల వయస్సు పైబడిన ఉపాధ్యాయులను, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిని, వికలాంగులను, గర్భిణీ స్త్రీలను, చంటి బిడ్డల తల్లులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షా విధులు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్స్ గా విధులు నిర్వహించిన వారితోపాటు మూల్యాంకన విధులు నిర్వహించిన వారిలో చాలామంది ఉపాధ్యాయులకు ఇప్పటివరకు రెమ్యూనరేషన్ చెల్లించలేదని తెలిపారు. గత సంవత్సరపు రెమ్యూనరేషన్ అమౌంట్ ను తక్షణం చెల్లించడంతోపాటు, ఈ ఏడాది విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు జాప్యం లేకుండా, సకాలంలో పారితోషికాన్ని చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ చేసిన వినతిపై డీఈఓ షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో వసతి సౌకర్యాలను కల్పించడంలో రాజీపడబోమన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. మూల్యాంకన విధుల పారితోషికాన్ని వెంటనే చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రాజకీయ జీవితం వేరు,వ్యక్తిగత జీవితం వేరు!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియమ్మ ఆరోగ్యం బాగోలేదని తెలుసుకున్న ప్రధానమంత్రి వెళ్లి పరామర్శించిన మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ.

ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిన మన నరేంద్ర మోడీ ఆలోచన విధానం వ్యక్తులు మెచ్చే విధంగా ఉంటుంది. వ్యక్తిత్వం కాపాడే విధంగా ఉంటుంది. ఏది ఏమయినప్పటికిని వారి ఔన్నత్యానికి,వారి సేవా భావానికి,వారి రాజనీతికి హ్యాట్సాఫ్ చెప్పక తప్పదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధిపై, అనేక రకాల సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు విమర్శలు చేస్తున్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా ఒక బాధ్యత గల వ్యక్తిగా పార్టీలను పక్కనపెట్టి మోడీ సోనియా గాంధీని వెళ్లి కలవడం అనేది పరామర్శించడం అనేది ఎంతో గొప్ప విషయం.

## మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలి.

-డీఈఓ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 6 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ మెయిన్ నందు జరగనున్న పదవ తరగతి మూల్యంకన కేంద్రంలో తగు వసతులు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా శాఖ విద్యాశాఖాధికారి షేక్ షంషుద్దీన్ కు విజ్ఞప్తి చేసింది. కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షేక్ షంషుద్దీన్ ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున మూల్యాంకన కేంద్రంలో చలువ పందిర్లు, కూలర్లు, ఫ్యాన్లు తగినన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మంచినీటి వసతితోపాటు, మజ్జిగను కూడా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మూల్యాంకన విధులకు 58 సంవత్సరాల వయస్సు పైబడిన ఉపాధ్యాయులను, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిని, వికలాంగులను, గర్భిణీ స్త్రీలను, చంటి బిడ్డల తల్లులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షా విధులు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్స్ గా విధులు నిర్వహించిన వారితోపాటు మూల్యాంకన విధులు నిర్వహించిన వారిలో చాలామంది ఉపాధ్యాయులకు ఇప్పటివరకు రెమ్యూనరేషన్ చెల్లించలేదని తెలిపారు. గత సంవత్సరపు రెమ్యూనరేషన్ అమౌంట్ ను తక్షణం చెల్లించడంతోపాటు, ఈ ఏడాది విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు జాప్యం లేకుండా, సకాలంలో పారితోషికాన్ని చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ చేసిన వినతిపై డీఈఓ షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో వసతి సౌకర్యాలను కల్పించడంలో రాజీపడబోమన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. మూల్యాంకన విధుల పారితోషికాన్ని వెంటనే చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహమ్మద్, జి.గోపీనాథ్ పాల్గొన్నారు.

## రిటైర్ టీచర్ మరణానికి మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి నివాళులు అర్పించారు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



పోరుమామిళ్ల గ్రామానికి చెందిన పొట్టి గారి వెంకటేశ్వర్లు (83) రిటైర్డ్ టీచర్ హఠాత్తుగా చనిపోవడం. విషయం తెలిసిన వెంటనే మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వారి ఇంటికి పోయి వారి పార్తిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఆ తరువాత వారి భార్య పిల్లలతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ నాకు చిన్నప్పుడు చదువు చెప్పిన గురువు గారు వెంకటేశ్వర్లు గారిని. ఆయన శిష్యులుగా వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులు మంచి ఉద్యోగాల్లో ఉన్నారని. నేను మండలాధ్యక్షునిగా ఉన్నప్పుడు రామేశ్వరం స్కూల్లో ఉపాధ్యాయునిగా చాలాకాలం పనిచేశారని .మంచి ఉపాధ్యాయునిగా అందరితో కలిసి మెలసి ఉండేవారని ఎంతో ఆప్యాయతగా నవ్వుతూ అందరితో మాట్లాడేవారని. ఉపాధ్యాయునిగానే కాకుండా మంచి కళాకారుడు .రచన. పాటలు. కవిత్వంలో.మంచి పట్టు సాధించారని.కంప్యూటర్స్ లేని సమయంలోనే పెయింట్స్ తో .అనేక చిత్రాలు. మరియు అక్షరాల తో వ్రాసేవారని. ఆయన చనిపోవడం పోరుమామిళ్ల గ్రామంలో ఒక గొప్ప వ్యక్తిని కోల్పోవడం జరిగిందని. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగిందన్నారు.

## అంగన్వాడి కేంద్రం ఉంది కానీ..... టీచర్లు లేరు...?

**సమయపాలనలేని....... అంగన్వాడి సెంటర్లు....?**

**9:30 గంటలైనా తెరుచుకొని సెంటర్లు.**

**ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం.**

**విధులకు అంగన్వాడి టీచర్లు డుమ్మా.**







**ఉదయం న్యూస్ సి.బెళగల్ మార్చి 31**

మండలంలో మొత్తం 58 అంగన్వాడి సెంటర్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఈ 58 అంగన్వాడి సెంటర్లను రెండు సెక్టార్లుగా విభజించి ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో నడపబడుతున్నాయి. ఇందులో సి.బెళగల్ సెక్టార్ కు సంబంధించి 28 అంగన్వాడి సెంటర్లు అలాగే కొత్తకోట సెక్టార్ కు సంబంధించి 30 అంగన్వాడి సెంటర్లు నడపబడుతున్నాయి. గ్రామాలలో నిర్వహించబడుతున్న అంగన్వాడి కేంద్రాల ముఖ్య ఉద్దేశం. పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు గర్భిణీ స్త్రీల సంరక్షణ కోసం పనిచేస్తుంది. ఈ అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రజలకు అందించే ముఖ్యమైన సేవలు పోషకాహారం, పిల్లలకు టీకాలు, ప్రీ స్కూల్ విద్యను అందించడం, ఆరోగ్య పరీక్షలు గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులకు సహాయం అందించడం. గ్రామీణ ప్రాంతాలలో చిన్నపిల్లల ఆరోగ్యం పోషణ విద్య అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్న అంగన్వాడి కేంద్రాలు ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి...? అంగన్వాడి కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల భవిష్యత్తును బలపేతం లో కీలక పాత్ర పోషిస్తున్నాయా...? అంగన్వాడి సేవలు గ్రామాలలో నిజంగా అందుతున్నాయా....? పిల్లలకు సరైన పోషకాహారం అందకపోతే వారి భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అంగన్వాడి సేవలు మరింతమెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ సి.బెళగల్ మండలంలోని కొత్తకోట సెక్టర్లో గల అంగన్వాడి కేంద్రాల్లో పనిచేయుచున్న టీచర్లు మాత్రం సమయపాలన లేకుండా తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అంగన్వాడి సెంటర్లు నడపాలి అని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా పల్ దొడ్డి, కొండాపురం, ముడుమాల, ఈ ర్లదిన్నె, సింగవరం, కొత్తకోట గ్రామాలలో అయితే ఈ అంగన్వాడి కేంద్రాల పరిస్థితి దారుణంగా ఉంది. ఈ గ్రామాలలో ఉదయం 9:30 గంటలైనా అంగన్వాడి కేంద్రాలు తెరచుకోవడం లేదు. ముఖ్యంగా సింగవరం, కొత్తకోట గ్రామాలలో ఆ యాలు ఉన్న టీచర్లు మాత్రం 11 గంటలకు మధ్యలో విధులకు హాజరవుతున్నారు. దీంతో చేసేదేమీ లేక ఆయాలు అన్ని తానై సెంటర్లను ముందుకు నడుపుతున్నారు. దీనంతటికీ ముఖ్య కారణం ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం అని స్పష్టంగా అర్థమవుతుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొన్నిచోట్ల సమయానికి అంగన్వాడి కేంద్రాలు తెరవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిల్లలకు అందాల్సిన పోషక ఆహారం ఆలస్యంగా లేదా అసలు అందకపోవడం జరుగుతుందని గ్రామాలలో స్థానికులు తెలిపారు. అంగన్వాడి కేంద్రం అంటే పిల్లలకు ఆహారం మాత్రమే కాదు వారి మొదటి పాఠశాల కూడా. అంగన్వాడి కేంద్రాలు బలపడితే దేశం బలపడుతుంది పిల్లల కడుపు నిండితే భవిష్యత్తు వెలుగుతుంది ప్రభుత్వం మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేకపోతే చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

## వర్ర తోకవలస గ్రామంలో దాహం కేకలు

**కలుషిత నీటిని సేవించి వ్యాధులు బారిన పడుతున్న గిరిజనులు**

(అరకులోయ ఉదయం న్యూస్ )



వేసవి ప్రారంభం లోనే తాగునీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చి ప్రజలు కన్నీటి కష్టాలు కనిపిస్తున్నాయి. అధికారులు నిర్లక్ష్యం కారణంగా గిరిజన గ్రామాల్లో మంచినీటి సమస్య తో గిరిజనులు విలవిలలాడుతున్నారు.మండలంలోని మారుమూల ప్రాంతమైన శిరగం పంచాయతీలో వర్ర తోకవలస గ్రామం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.ప్రతి గ్రామానికి మంచినీటి భద్రత , ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతున్న ఏళ్ల తరబడి తమ గ్రామంలో మంచి నీటి సమస్య వేధిస్తోందని అంటున్నారు.గిరిజన ప్రాంతంలో త్రాగునీరు కల్పన కోసం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని ప్రభుత్వం చెబుతున్న అవి ప్రకటనలు వరకే పరిమితం అవుతున్నాయని ఆరోపణలు గుప్పిస్తున్నారు.త్రాగు నీరు లేక దాహం కేకలతో నిత్యం అల్లాడుతున్నమని గ్రామస్తులు వాపోతున్నారు.గుక్కెడు నీరు కోసం పొలాలు, ఊట గడ్డల వెంట ఉరుకులు పరుగులు పెడుతున్నారు.కలుషిత నీటి ను సేవించి అనారోగ్య బారిన పడుతున్నామని తమ గోడును వినిపిస్తున్నారు.గతంలో జల్ జీవన్ మిషన్ పథకం మంజూరైంది.ప్రతి ఇంటికి కొళాయి కోసం బోర్ బావి తవ్వి, పనులను మొదలు పెట్టడంతో మంచి నీటి కష్టాలు తీరయని గ్రామస్తుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.అయితే ఆ సంతోషం ఎక్కువ రోజులు ఉండలేదు గుత్తేదారుడు పనుల్ని అర్ధాంతరంగా మధ్యలోనే ఆపివేయడం తో మళ్లీ ఆ గ్రామంలో మంచి నీటి కష్టాలు మొదలయ్యాయి.త్రాగునీరు కోసం ఏర్పాటు చేసిన బోర్ బావి, పైపులకు మట్టి కప్పకుండా, పైన ఉంచాడంతో అలంకార ప్రాయంగా దర్శనం ఇస్తున్నాయి.జల్ జీవన్ మిషన్ పథకం పనులు ఇంకా కొలిక్కి రాకపోవడంతో త్రాగునీరు కష్టాలు తప్పడం లేదు.దీంతో గ్రామస్తులకు మంచినీటి సౌకర్యం అందని ద్రాక్షగా మారింది.పాలకులు, అధికారులకు ఎన్నిసార్లు తమ గోడు ను విన్నా వించిన పట్టించుకుని నాధుడే కరువయ్యారని ఆరోపిస్తున్నారు.తమ గ్రామంలో ఉన్న సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తోచడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు.ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యమ్నయ చర్యలు చేపట్టకపోవడం పై గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు.వేసవికాలం ప్రారంభంలోనే మంచినీటి ఎద్దడి ఇలా ఉంటే రానున్న రోజుల్లో మరింతగా ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు.ఉన్నతాధికారుల పర్యావేక్షణ లేకపోవడం సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవటంతో మంచి నీటి సమస్యలు ఉత్పనమవుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.ప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి వర్ర తోకవలస గ్రామంలో జల్ జీవన్ మిషన్ పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి తాగునీరు అందించేల చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్ డబ్ల్యూఎస్ అధికారి కు వివరణ కోరగా,జల్ జీవన్ మిషన్ కు సంబంధించి బిల్లు లు పెండింగ్ ఉండటంతో పనులు జరగడం లేదని తెలిపారు.

## ప్రాణంతకమైన సైనేట్ వాడకం మానవాళికి పెనుముప్పు

**మైనింగ్ పరిసర ప్రాంతాలలో గాలి,నీరు,నేల పూర్తిగా కలుషితం.**

**నీరు,భూమి కలుషితంతో కనుమరుగవుతున్న పండ్ల తోటలు.**

**ఆందోళనలో రైతులు,ప్రజలు.**

**జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లకు వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి గీత మాధురి,బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి.**


**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రాణాంతకమైన సైనైట్ వాడకం మానవాళికి పెనుముప్పని,మైనింగ్ కార్యకలాపాల వలన కాలుష్యం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి గీత మాధురి,బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి లు మంగళవారం రోజున వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంత్రులతో వారు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ మైనింగ్ వారు జొన్నగిరి,బొల్లవానిపల్లె,పగిడిరాయి గ్రామాల పరిధిలో బంగారు వెలికి తీయుటకు అక్కడ ఫ్యాక్టరీను ఏర్పాటుచేసి మైనింగ్ పనులను ప్రారంభించారని,ఈ మైనింగ్ పనులలో భాగంగా వెలికితీసిన బంగారం శుద్ధి చేయడానికి ప్రాణాంతకమైన సైనైట్ వంటి రసాయనాలను వాడడం ద్వారా చుట్టూ ఉన్న భూగర్భ జలాలు,గాలి, భూమి కలుషితం అవుతున్నాయని వారు మంత్రులకు తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో అక్కడ గ్రామాలు ఖాళీ చేయవలసిన పరిస్థితి ఉందని,ఇప్పటికే అక్కడి గ్రామాలలో క్యాన్సర్,కిడ్నీ మరియు అంతుచిక్కని వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని,అక్కడ కనీసం తాగునీటికి శుద్ధి జలం కూడా లేదని వారు మంత్రులకు వివరించారు.అక్కడ ఉన్న పంట భూములు పళ్ళ తోటలు బాగా దెబ్బతిన్నాయని,ప్రజలు వాయు కాలుష్యం వలన అనారోగ్యం పాలవుతున్నారని కావున వెంటనే మైనింగ్ నిర్వహిస్తున్న వారిపైన,ఫ్యాక్టరీ పైన,యాజమాన్యం ఆయన తగు తీసుకోవాలని వారు మంత్రులకు వివరించారు.ముఖ్యంగా మైనింగ్ పరిసర ప్రాంతాలలో ఉన్న పండ్ల తోటలలో భూగర్భ జలాలు కలుషితం అయి అక్కడ ఉన్న చెట్లు చనిపోయాయని,పంటలు కూడా సరిగ్గా పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలియజేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మంత్రులను కోరారు.ఈ కార్యక్రమం బోయవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి నాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ నాగేశ్వరావు, బీజేపీ సాయి,చలపతి,రామకృష్ణ మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఉన్న జయలలిత భవనం సీజ్: ఏకంగా రూ.లక్షల్లో ఆస్తి పన్ను బకాయిలు?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తమిళనాడు మాజీ సీఎం జయలలితకు హైదరాబాద్‌లో ఇల్లు ఉంది ఆ ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందనరాలేదు.ఈ క్రమంలో యూసఫ్‌గూడలో ఉన్న జీం4 భవనాన్ని సీజ్ చేశారు. జయలలిత ఇంటికి సంబంధించి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నట్లు చెబుతున్నారు.

జయలలిత భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశర్ను. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు నగరంలోని యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ సర్కిల్-38 పరిధి శ్రీనగర్‌కాలనీలో జీం4తో భవనం ఉంది. జయలలిత పేరుతో ఇంటి నంబరు 8-3-1099/ఎ పీటీఐఎన్ నంబరు.1100833474 గా రిజిస్ట్రేషన్ అయ్యింది. అయితే 2017 నుంచి ఈ భవనానికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ భవనానికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిల్ని చెల్లించాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ నోటీసులు ఇచ్చారు.

## కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మని మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కడపలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ భేటీలో మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్, అరవ శ్రీనివాసులురెడ్డి, పరిటాల వెంకట సుబ్బయ్య,పాలకొండు రాజశేఖర్ రెడ్డి,పోతిరెడ్డి రెడ్డయ్య, చంద్రగిరి ప్రహ్లాద్ రెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి, పామూరి బాలి రెడ్డి,మాచుపల్లి కృష్ణారెడ్డి, ఉప్పతి సుబ్బా రెడ్డి,అందురు వెంకట సుబ్బా రెడ్డి, కోటపాటి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా పేదరికం నిర్మూలించడానికి చేపట్టిన పి -4 కార్యక్రమాన్ని ప్రారంభించిన రితిష్ రెడ్డి

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల



బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ కే. రితేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అత్యంత ప్రతిష్టాత్మకంగా, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రారంభించిన పి4 (ా4 –ాబఎశ్రీఅప్రాతీఅజ్ఞవ ావశీజూశ్రీవ ాఖతీఅవతీంష్ట్రఅజూ) కార్యక్రమం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. బద్వేల్ పట్టణంలోని ఎస్.బి.వి.ఆర్ (ాదీఎ=) ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి గారు, ఆర్డీవో చంద్రమోహన్ గారు, నియోజకవర్గ మార్గదర్శకులు మరియు బంగారు కుటుంబ సభ్యులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి గారు మాట్లాడుతూ, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉన్నతమైన ఆలోచనతో ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, సమాజంలోని అట్టడుగు వర్గాలకు ఆర్థిక పరిపుష్టిని అందిస్తూ వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే పి4 ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఒక సంవత్సర కాలంలో ఎందరో లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా విశేష ప్రయోజనం చేకూరిందని, రాబోయే రోజుల్లో బద్వేల్ నియోజకవర్గంలో మరిన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని చేరువ చేసి, ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి రితిష్ రెడ్డి గారు మరియు ముఖ్య తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

# బ్రహ్మంగారిమఠంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్

## గొడుగులతో వినూత్న నిరసన చేపట్టిన సిపిఎం

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠం లో బస్ షెల్టర్ లేక భక్తులు, గ్రామస్తులు, యాత్రికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారి ఇబ్బందులను గమనించి వెంటనే మఠం 5,రోడ్ల సెంటర్ లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మఠం 5,రోడ్ల సెంటర్ లో గొడుగులు, ధాన్యంపట్ట, నీడగా పెట్టుకుని వినూత్న ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తో కలసి వారు మాట్లాడుతూ..... భూత భవిష్యత్తు వర్తమాన కాలాలను తత్వాల ద్వారా ప్రపంచానికి తెలియజేసి కాలం మార్పును ప్రపంచానికి చూపిన యోగి, కులం గోడలను కూల్చిన భోగి శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారు సజీవ సమాధి వహించిన గొప్ప ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బ్రహ్మంగారి మఠం అని వారన్నారు. ఇటువంటి పుణ్యక్షేత్రంలో బస్సు షెల్టర్ లేక వివిధ రాష్ట్రాల నుండి దేశ విదేశాల నుంచి వచ్చే యాత్రికులు భక్తులు, మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు. మండల అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వంలో రొడ్ల వెడల్పు సందర్భంగా బస్ షెల్టర్ తొలగించారని త్వరలోనే మరో షెల్టర్ ఏర్పారుచేస్తామని చెప్పి సంవత్సరాలు గడిచాయని గత ప్రభుత్వం పోయి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని వారు గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే గారు బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని పత్రికా ముఖంగా తెలిపి నెలలు గడుస్తున్నాయని, షెల్టర్ ఏర్పాటు మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దీనికంతటికీ కారణం కూటమి నాయకుల మధ్య ఉన్న వైరుధ్యాలు వ్యక్తిగత ప్రాకులాటే కారణమని సోషల్ మీడియాలో రోజువారి కథనాలువస్తున్నాయని వారు గుర్తు చేశారు. షెల్టర్ లేని కారణంగా భక్తులు, యాత్రికులు టి అంగల్ల దగ్గర పండ్ల బండ్ల దగ్గర పందులు, ఆవులు, కుక్కలు, తాగుబోతులతో ఎండకు వానకు ఇబ్బందులు పడుతూ బక్తితో వచ్చిన వారు ఉసూరుమంటూ తిరుగు ప్రయాణం అవుతున్నారని వారు ఆవేదనవెళ్ళబుచ్చారు. వెంటనే ఎమ్మెల్యే గారు, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని తాత్కాలిక బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో భిక్షాటన ద్వారానైన బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవిందస్వామి, రెబ్బా నరసింహులు, రాహుల్, భాస్కర్, ఆంజనేయులు అరవింద్, దేవా గుర్రయ్య, రమణ,కేశవ, శ్రీనివాసులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహావీర్ జయంతి శుభాకాంక్షలు

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల



బద్వేలు నియోజకవర్గ అదనవసన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు ప్రజలందరికీ మహావీర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.
శాంతి, సహనం, సత్యం మార్గంలో నడిపించిన మహావీరుడి బోధనలు మన జీవితాలకు మార్గదర్శకం. ప్రజలందరూ ఈ మహనీయుడి అడుగుజాడల్లో నడవాలని కోరుకుంటున్నారు. ఎంతో మహోన్నతమైన వ్యక్తి ఆయన మహావీర్ గారి ఆశయాలను నెరవేర్చాలని విశ్వనాథ రెడ్డి గారు ప్రజలందరికీ మార్గదర్శకం చేశారు ఈ కార్యక్రమంలో నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు మరియు ముఖ్య వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# శాశ్వత అధికారం కోసమే డీలిమిటేషన్ కుట్ర: సీఎం రేవంత్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



50 శాతం ఫార్ములాతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం: సీఎం రేవంత్
నియోజకవర్గాల పునర్విభజన పార్టీల సమస్య కాదు..అది సౌత్ ఇండియా సమస్య. దీనిపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలి
ఇక్కడి ప్రజల కోసం బీజేపీ ఎంపీ లక్ష్మణ్? రాజీనామా చేయాలి..డీలిమిటేషన్‌పై విస్తృత చర్చ జరగాలి
రాష్ట్రంలో అందరికీ క్యాన్సర్ టెస్టులు.
రైతులు విచ్చలవిడిగా పెస్టిసైడ్స్, ఎరువులు వాడొద్దు, పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలిలి
కల్తీ ఫుడ్ కట్టడికి త్వరలో స్పెషల్ వింగ్.
కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు.. ఆయన గృహ నిర్బంధంలో ఉన్నారని అనుమానం.
హరీశ్ కాలనాగు కన్నా ప్రమాదకరమని కామెంట్
మీడియాతో సీఎం చిట్?చాట్:
హైదరాబాద్ దేశంలో మెజార్టీ సీట్లను దక్కించుకొని అధికారాన్ని శాశ్వతం చేసుకోవడమే లక్ష్యంగా బీజేపీ డీలిమిటేషన్ కుట్రకు తెరతీసిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచాలనే ఫార్ములా నియంతృత్వ పాలనకు దారి తీస్తుందని, ఇది దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు గొడ్డలిపెట్టులాంటిదని పేర్కొన్నారు.
శాసన మండలిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ మీడియాతో చిట్ చాట్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే సౌత్ ఇండియాకు తీరని అన్యాయం జరుగుతుంది.. ఈ పునర్విభజన రాజకీయ పార్టీల సమస్య కాదు..సౌత్ ఇండియా సమస్య దీనిపై దక్షిణాది బీజేపీ నేతలు అవగాహన పెంచుకొని మాట్లాడితే మంచిది అని హితవు పలికారు.
పునర్విభజనపై బీజేపీ లక్ష్మణ్ వితండవాదం చేస్తున్నారని, సౌత్ ఇండియా ప్రజల ప్రయోజనాల కోసం ఆయన రాజీనామా చేయాలని సూచించారు. రాజ కీయంగా మన అవసరం ఉన్నప్పుడే వాళ్లు సౌత్ ఇండియాను పట్టించుకోవడంలేదు, అలాంటిది ఇక నియోజకవర్గాల పునర్విభజన జరిగితే వారికి దక్షిణాది రాష్ట్రాల అవసరం లేకుండా పోతుంది. దక్షిణాదిలో వాళ్లకు ఒక్క సీటు రాకున్నా..కేంద్రంలో సర్కార్ ఏర్పాటు చేసుకోవచ్చు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చలాయించే ప్రమాదం ఉంది అని సీఎం రేవంత్? వ్యాఖ్యానించారు.
డీ లిమిటేషన్ జరిగితే ద్వితీయ శ్రేణి పౌరులుగా మారుతం.
దేశాభివృద్ధిలో భాగమైన సౌత్ ఇండియా ప్రజలను కేంద్రం శిక్షించాలని చూస్తున్నదని, ఇది సరైన పద్ధతి కాదని సీఎం రేవంత్? అభిప్రాయపడ్డారు.

# చింతలపల్లె గ్రామంలో సిమెంట్ రోడ్డు ను ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జి నితిన్ రెడ్డి

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( కలసపాడు )



ఈరోజు బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండలం చింతల పల్లె పంచాయతీ చింతలపల్లి గ్రామంలో సిసి రోడ్ ను రితేష్ రెడ్డి గారు ప్రారంభించారు.. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గ్రామ గ్రామాల్లో సిసి రోడ్లను వివిధ రకాల అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున ప్రారంభించారు ఈ మండలంలో తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో చాలా పనులు జరిగాయి ఈయన గారు ఎంతో అంకితభావంతో పనిచేసే గ్రామాన్ని మండలాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారు దీనికి విజయమ్మ గారు రితేష్ రెడ్డి గారు ఎంతో చేయూతను. అందించారు ఈ కార్యక్రమంలో రితేష్ రెడ్డి గారు మండల నాయకుడు రంతు టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# ఏప్రిల్ 1న 'బ్లాక్ డే' ను జయప్రదం చేయండి!

--అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపు

ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు

:నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ 36 కోట్ల మంది కార్మిక వర్గం ఫిబ్రవరి 12 న సమ్మెచేసినప్పటికీ లేబర్ కోడ్స్ ఏప్రిల్1 వ తేదీ నుండి అమలు చేయాలని కేంద్ర బీజేపి ప్రభుత్వం నిర్ణయంతీసుకున్నది. లేబర్ కోడ్స్ అమలుకు నిరసనగా బ్లాక్ డే నిర్వహించాలని బారత అఖిలపక్ష కార్మిక సంఘాలు ఢిల్లీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నాయి. అందులో భాగంగా అనకాపల్లి జిల్లా లో ఏప్రిల్ 1 వ తేదీన కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలపాలని, భోజన విరామ సమయంలో నిరసనలు తెలపాలని, సాయంత్రం ఉమ్మడిగా ఊరేగింపులు జయప్రదం చేయాలి.
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు। లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక వర్గానికి నష్టం కలిగించే విధానాలు అనుసరిస్తున్నది. దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా 2026 ఫిబ్రవరి12 న 36 కోట్ల మంది కార్మికవర్గం సమ్మె చేశారు. కనీసం కార్మిక సంఘాలతో సంప్రదింపులు చేయాలన్న ప్రజాస్వామిక పద్ధతులు పాటించకుండా, కోట్లాది మంది కార్మికుల నిరసన గళాన్ని పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో 2026 ఏప్రిల్1 నుండి నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు పూనుకోవడం దుర్మార్గం, అప్రజాస్వామికం. చరిత్రలో కార్మికులహక్కులను కాలరాసిన వారు చరిత్ర హీనులుగా అయ్యారు. ఆ ప్రభుత్వాలు అభాసు పాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.
కార్మిక వర్గం పోరాడటం తప్ప ఇంకొక మార్గంలేదు. "పోరాడితే పోయేది ఏమి లేదు. బానిస సంకెళ్ళు తప్ప" అని కారల్ మార్క్స మహాశయుడు ఏనాడో నినదించారు. ఈ నాటి పాలకవర్గాలు కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెట్టడంలో భాగంగానే కేంద్రప్రభుత్వం ఏప్రిల్1 వ తేది నుండి లేబర్ కోడ్స్ అమలుచేస్తున్నది. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్1న జరిగే 'బ్లాక్ డే' ని జయప్రదంచేయాలని, సిఐటియు జిల్లా కమిటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వివి. శ్రీనివాసరావు, అర్. శంకరరావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రతి పల్లెలో స్వేచ్ఛా వాతావరణమే లక్ష్యం

కారంపూడి, ఉదయం న్యూస్, మార్చి 31 :



పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కారంపూడి మండలం లోని మిర్యాల గ్రామంలో కార్డెన్ అండ్ సేర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురజాల డిఎస్పి వెంకటరమణ ఆధ్వర్యంలో తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాలలోఈ కార్డెన్ సేర్చ్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని రాష్ట్ర మరియు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డిఎస్పి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడప క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అలాగే ప్రజలు ఎటువంటి ఫ్యాక్షన్ గొడవలు లేని స్వేచ్ఛా జీవితం గడపాలని, అలాంటి గ్రామాలే అభివృద్ధిలో ముందు ఉంటాయని, ఆ దిశగా ఉన్నత అధికారులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ముగ్గురు సీఐలు, ఏడుగురు ఎస్ఐలు,ఏసైలు, హెడ్ కానిస్టేబుల్ 8 మంది, కానిస్టేబుల్ తొమ్మిది మంది, హోంగార్డులు 15 మంది పాల్గొన్నారు.

# నేడు ముక్కెళ్ల గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు

టిడిపి తుగ్గలి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు.

తుగ్గలి:ఉదయం న్యూస్:



తుగ్గలి మండల పరిధిలోని గల ముక్కెళ్ల గ్రామానికి బుధవారం రోజున పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు వస్తున్నట్లు తుగ్గలి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు తెలియజేశారు. ఉదయం 11 గంటలకు ముక్కెళ్ల గ్రామం నందు 47 లక్షల నిధులతో నూతనంగా నిర్మించినటువంటి సిసి రోడ్లు,డ్రైన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని ఆయన తెలియజేశారు. అనంతరం ముక్కెళ్ల గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలియజేశారు.కావున మండల పరిధిలోని గల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలియజేశారు.

# వాటర్ ప్లాంట్, ఆర్ బి కే, విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

కడప ఎంపీ అవినాష్ రెడ్డి కడప బ్యూరో (దువ్వూరు) ఉదయం ప్రతినిధి




దువ్వూరు మండలంలోని తెల్లబశాతల గ్రామంలో వాటర్ ప్లాంట్ ఆర్ బి కే విలేజ్ క్లినిక్ ను కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ నీటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఇటువంటి కలతలు లేకుండా కలిసికట్టుగా జీవించాలని ఆయన పేర్కొన్నారు . రాబోయే రోజుల్లో వైయస్సార్ ఆదరించాలని ఆయన ప్రజలు పోరారు . వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు కావలసిన అన్ని రకాలైన సౌకర్యాలతో పాటు ఆర్థికంగా ముందుండేలాగా అన్ని విధాలుగా చేయూతనిచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పేది ఒకటి చేసేది మరొకటిని ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ముత్యాల రామ్ గోవింద్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారు,మాజీ శాసనసభ్యులు మరియు శిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ శెట్టిపల్లి రఘురామిరెడ్డి గారు, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెద్యశీ వెంకటసుబ్బారెడ్డి గారు, మాజీ వ్యవసాయ శాఖ సలాదారుడు ఇరుగం రెడ్డి తిరుపాల్ రెడ్డి గారు, మాజీ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సుమటూరు ప్రసాద్ రెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెద్యం చంద్రశేఖర్ రెడ్డి,దువ్వూరు మాజీ జెడ్పిటిసి బాబు, దువ్వూరు ఎంపీపీ జై చంద్రారెడ్డి, జడ్పిటిసి కృష్ణయ్య, ఏవి సుబ్బారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, మూలే సుధాకర్ రెడ్డి, షరీఫ్,జూ అమర్ నాథ్ రెడ్డి, మరియు జిల్లా జాయింట్ సెక్రెటరీ గోవిందు రవిశంకర్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్ల అక్రమ విక్రయాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

పత్తికొండ నూర్ :(ఉదయం న్యూస్ )



పత్తికొండలో హోటల్ చిరు వ్యాపారస్తులకు సంబంధించిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల అక్రమ విక్రయాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి రాజా సాహెబ్ యు కారుమంచి డిమాండ్ చేశారు మంగళవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి రాజా సాబ్ యు కారుమంచి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో ఎల్పిజి గ్యాస్ సిలిండర్లను అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ ఆధ్వర్యంలో ఈ రోజు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది., ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా కొన్ని వ్యక్తులు గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసి, వినియోగదారులకు అధిక ధరలకు అమ్ముతూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధమైన అక్రమ కార్యకలాపాల వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి, అక్రమంగా గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెద్ద ఈరన్న నెట్టకంటయ్య ఏఐవైఎఫ్ నాయకులు రమేష్ సురేష్ ప్రజా సంఘాల నాయకులు గుండు బాషా రంగన్న రవికుమార్ రవి అనిల్ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం

# పిల్లుట్ల లో మధ్యాహ్న భోజన పథకం ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని

మాచవరం, ఉదయం న్యూస్, మార్చి 31 :

మాచవరం మండలం, పిల్లుట్ల గ్రామం నందు గుర్రం వీర గోపాల కృష్ణారెడ్ల ప్రభుత్వ పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ప్రాంగణంను తరగతి గదులను పరిశీలించి, అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు వడ్డించే భోజనం ప్రతీ రోజూ మెనూ ప్రకారం సుచిగా రుచిగా పెడుతున్నార లేదా అని యరపతినేని విద్యార్థుల అభిప్రాయం ను అడిగి తెలుసుకున్నారు.

# కేంద్ర నిధులు పంచాయతీలకు అందట్లేదు: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



పదిహేనవ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీల కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ముందు నుంచే బీజేపీ చెబుతోందని ఆ పార్టీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు.
15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు విడుదల చేసిన నిధులను దారి మళ్లించకుండా వెంటనే గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ సోమవారం చలో అసెంబ్లీ నిర్వహించింది. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ. 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదల చేసిన సుమారు రూ. 640 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు చేరకుండా దారి మళ్లిస్తోందని తెలిపారు. కేంద్రం విడుదల చేసిన నిధులను దారి మళ్లించకుండా వెంటనే పంచాయతీలకు విడుదల చేయాలని సీఎంను కోరారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

ఏ కొండూరు, (ఉదయం న్యూస్)



డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల భారి నుంచి యువతను కాపాడాలని, మహిళలు మరియు ఆడబిడ్డలపై జరుగుతున్న దాడులను కట్టడి చేయాలని డిమాండ్ చేస్తూ ఐద్వా (మహిళా సంఘం), సిఐటియుఆధ్వర్యంలో ఏ.కొండూరు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా మహిళలు ర్యాలీగా సాగుతూ డ్రగ్స్ వద్దు బ్రో అంటూ డ్రగ్స్ ను తక్షణమే నిర్మూలనకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.
ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్. కుమారి మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత అలవాటు పడటం వల్ల వారు దారి తప్పి సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల ప్రభావంతో యువతలో నియంత్రణ కోల్పోయి మహిళలపై హత్యాచారాలు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు సమాజానికి ప్రమాదకరమని, వీటిని అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
మత్తు పదార్థాల విక్రయం, వినియోగంపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు, ఉపాధి మరియు క్రీడల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అలాగే యువతలో చైతన్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు
ఇక సమాజం మొత్తం కలిసి డ్రగ్స్ వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా మార్గనిర్దేశం చేయాలని అనే తెలిపారు.
ఈ నిరసన కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు ఆళ్ల ఉమాదేవి,
టి. విజయలక్ష్మి, సిఐటియు నాయకులు పి. పద్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉండాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలపై బ్రాహ్మణ చైతన్య వేదిక ఆగ్రహం....

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



.నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి . సుబ్బారావు ఆళ్లగడ్డ,మార్చి31, బ్రాహ్మణులు దేవతలా అంటూ ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లాఅధ్యక్షులు కె.పి.వి. సుబ్బారావు తీవ్రంగా ఖండించారు. అర్చకత్వం, పూజా విధానాన్ని రద్దు చేయాలన్న ఆయన డిమాండును ఆయన ఆక్షేపించారు.యుగాలుగా పూజా విధానం, మంత్ర పఠనం చేస్తున్నది బ్రాహ్మణులేనని వారు గుర్తు చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు తగవని ఆయన హితవు పలికారు.

# జిల్లాలో పరిశ్రమలకు ఊతం - రూ.97 లక్షల రాయితీలకు ఆమోదం

12 పరిశ్రమల యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం

నంద్యాల, మార్చి 31:- ఉదయం న్యూస్ ప్రతినిధి




ఉత్పాదన, సేవా రంగాల్లో 12 యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డి ఆర్ డి ఏ పి డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 868 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 846 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 22 దరఖాస్తులను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీలు, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీలు, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోజనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 12 పరిశ్రమల యూనిట్లకు మొత్తం రూ.97.08 లక్షల రాయితీలను కమిటీ ఆమోదించినట్లు తెలిపారు.జిల్లాలో నూతనంగా ఆమోదం పొందిన 19 ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర అవగాహన కలిగి, భూసంబంధిత సమస్యలు, నీటి వనరులకు సంబంధించిన అడ్డంకులు వంటి అంశాలను విశ్లేషించి, తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఎన్ ఈ డి సి ఏ పి తో సమన్వయం చేసుకుంటూ ప్రతి ప్రాజెక్టులో ఎదురవుతున్న సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే జాయింట్ కలెక్టర్‌కు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల మేనేజర్‌కు సూచించారు. జిల్లాలోని 44 విభాగాల్లో 12 విభాగాల పనితీరు నిరుత్సాహకరంగా ఉన్న నేపథ్యంలో, వాటి పనితీరును మెరుగుపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఈ ఆర్థిక సంవత్సరానికి 260 మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు కేవలం 90 మందికి మాత్రమే శిక్షణ పూర్తయినట్లు వెల్లడైందని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.పీఎం విశ్వకర్మ పథకం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. శిక్షణ కేంద్రాల పనితీరు, లబ్ధిదారులకు అందాల్సిన టూల్ కిట్లు, రుణాల మంజూరు తదితర అంశాలపై వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు 3,662 మందికి శిక్షణ పూర్తవగా, సుమారు 7,000 మందికి పైగా అభ్యర్థులు ఆమోదం పొందినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కోబ్లర్ (చెప్పులు కుట్టే వారు), గోల్డ్‌స్మిత్ (బంగారు పనివారు) విభాగాలకు మాత్రమే రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో పనిచేసిన 9 ప్రైవేట్ శిక్షణ కేంద్రాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమగ్ర నివేదికను 3 రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో మొత్తం ఎంఎస్‌ఎంఈల సంఖ్య, మండల వారీగా ఎంఎస్‌ఎంఈలు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ల వివరాలు, ఆన్‌లైన్ రిపోర్టులు మరియు పెండింగ్ స్థితిగతులపై పూర్తి సమాచారం వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# పార్లమెంట్ ఎస్టిమేషన్ కమిటీ సభ్యుడుగా ఎన్నికైన...

కడప బ్యూరో (దువ్వూరు) ఉదయం ప్రతినిధి



నిరంతర కృషీ వలుడు, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే యోధుడు కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డిని పార్లమెంట్ ఎస్టిమేషన్ కమిటీ సభ్యుడిగా కీలక పదవికి ఎంపిక చేశారు. ఆ మేరకు సోమవారం సాయంత్రం పార్లమెంట్ లో బులిటెన్ విడుదల చేశారు.పార్లమెంటు ద్వారా అభివృద్ధి కోసం చేసే ఖర్చు, వ్యయాల వివరాలను ఎంపీ అవినాష్ పరిశీలిస్తారు.ఆ మేరకు... పార్లమెంట్ ఎస్టిమేషన్ కమిటీ సభ్యుడుగా ఎన్నికైన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని దువ్వూరు మండలం, చల్లబసాయ పల్లెలో మంగళవారం ఉదయం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి,వైఎస్ఆర్సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యశీ చంద్ర శేఖర్ రెడ్డి లు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పట్టు కండువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం స్వామి శ్రీ వివేకానంద సూక్తులు పుస్తకాన్ని రెడ్యశీ బహుకరించారు.పుస్తకాన్ని మీరు రోజు 3,4 సూక్తులు చదవాలని రెడ్యశీ కోరగా తప్పక చదువుతానని ఎంపీ అవినాష్ తెలిపారు. ఈ సందర్భంగా రెడ్యశీ మాట్లాడుతూ... ఈ పదవి అవినాష్ కు వన్నె కాదని, అవినాష్ నే పదవికి వన్నె అని, ఈ పదవికి అవినాష్ సంపూర్ణంగా న్యాయం చేస్తారని రెడ్యశీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మాజీ శాసనసభ్యుడు, వైఎస్ఆర్సిపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి ....సిపిఎం

ఉదయం న్యూస్ :దేవనకొండ మార్చి 30



గత ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు నేపథ్యంలో భారీగా నష్టపోయిన మండల రైతాంగాన్ని ఆదుకునేందుకు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ డిమాండ్ చేశారు
మంగళవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కు దేవనకొండ మండలంను కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు యూసుఫ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ గత వ్యవసాయ సీజన్ లో ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ నందు ఆగస్టు మాసం నుండి అక్టోబర్ నెల వరకు అతివృష్టి నేపథ్యంలో ఖరీఫ్ సీజన్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు ఎకరాకు 8 నుండి 10 కింటాలు రావలసిన పత్తి మూడు నాలుగు క్వింటాలకే పరిమితమైందని అదేవిధంగా ఇతర వాణిజ్య పంటలు, వేరుశనగ, కంది ,ఆముదము జొన్న, మొక్కజొన్న వంటి పంటల దిగుబడి భారీగా పడిపోయిందని పెట్టుబడులు మాత్రం వేలకు వేలు పెట్టి దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని కావున ప్రభుత్వం స్పందించి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువకు నుండి సాగునీరు వస్తున్న పంట కాలువలు లేని నేపథ్యంలో రైతులందరికీ సాగునీరు రావడంలేదని ఇది ప్రభుత్వం గమనించాలని ఆయన కోరారు వాస్తవ పరిస్థితుల్లో గమనించి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు కౌలుట్ల, మార్కండేయులు , జయ రాముడు, చిన్న కౌలుట్లయ్య, రామాంజనేయులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు....

# ఉగాది పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని రవీంద్రభారతి 1 వ అంతస్థులో ఉండే హాలు నందు మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడప గాండ్ల డా చక్రవర్తి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవనామ ఉగాది పురస్కారాలు వైభవంగా నిర్వహించారు ఇందులో భాగంగా స్వచ్ఛందంగా మూడు దశాబ్దాల నుండి సేవలు అందిస్తున్నందుకు ఆధ్యాత్మికంగా సామాజికంగా ప్రజలతో కలిసి పని చేస్తున్నందుకు విశ్రాత కలెక్టర్ శ్రీ లక్ష్మీకాంతం, ఎం వి రావ్ ఫౌండేషన్ అధినేత లీలా మోహన్ కృష్ణ, మాజీ కేంద్రమంత్రివర్యులు వేణుగోపాలాచారి , విశ్రాంత జడ్జి మాల్యాద్రి , న్యూ కంబాల శివ లీలారెడ్డి, సురభి శంకర శర్మ అష్టావధాని చేతులమీదుగా ఉగాది జాతీయ సంస్కృతి గౌరవ పురస్కారం 2026 కు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు అందుకున్నారు. పురస్కారం అందించినందుకు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి యాదవ్ కి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేసిన బి యస్ నారాయణరెడ్డి ఉగాది పురస్కారం అందుకున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఉపాధ్యాయులు తాలూకా గిద్దలూరు తాలూకాలోని అభిమానులు ఎన్జీవో సంఘ సభ్యులు అభినందించారు

# ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

(అరకులోయ ఉదయం న్యూస్ )



అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నికలు అరకులోయ మండల కేంద్రం లోని గిరిజన ఉద్యోగుల భవనంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు మసాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎన్నిక అధికారిగా కిల్లు రామ్మూర్తి నాయుడు వ్యవహరించారు.ఈ ఎన్నికల్లో అరకులోయ గిరిజన ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు గా పెట్టెలి ఆనందరావు ,ప్రధాన కార్యదర్శి గా డి.త్రినాథ రావు ను ఉద్యోగ సంఘం నాయకులు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.ఈ నేపథ్యంలో ఏకగ్రీవం గా ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు అభినందించారు. గిరిజన ఉద్యోగ సంఘం మండల అధ్యక్షుడు పెట్టేలి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి బి.త్రినాధ్ రావు మాట్లాడుతూ మమ్మల్ని నమ్మి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవం గా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వారి హక్కుల పరిరక్షణకు , సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.మండల కమిటీ సభ్యులను సమన్వయం చేస్తూ సంఘ కార్యకలాపాలను పటిష్టం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ ఎన్నికల ప్రక్రియ లో జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా ఆర్గనైజియింగ్ సెక్రటరీ మఠం వెంకటరమణ,కోశాధికారి వలసనైని కొండలరావు, జిల్లా ఉపాధ్యక్షులు నందోలి మహేష్, జిల్లా జాయింట్ కార్యదర్శి జన్ని సింహాచలం ,జిల్లా ఉపాధ్యక్షులు పాంగి నందొ ఏపీటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనుర్జాయ్ ఎన్ టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పౌల్ యటీఎఫ్ నాయకులు చిట్టిబాబు తదితర ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిల్లుట్లలో ఉచిత పశు వైద్య శిబిరం

మాచవరం, ఉదయం న్యూస్, మార్చి 31:



పల్నాడు జిల్లా మాచవరం మండలం, పిల్లుట్ల గ్రామం లోని పాత పంచాయతీ ఆఫీస్ వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ - పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిభిరం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి పి.శ్రీనివాసరావు పాల్గొని పశు సంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన పశువుల ధాణా, మందుల స్టాల్ ని పరిశీలించారు.



# సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానం,

కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి

మైదుకూరు నియోజకవర్గ సర్పంచులను సన్మానించిన కడప పార్లమెంటు సభ్యులు శ్రీ వైయస్ అవినాష్ రెడ్డి గారు, వైసిపి జిల్లా అధ్యక్షులు శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి గారు, మాజీ శాసనసభ్యులు శ్రీ రఘురామిరెడ్డి గారు... పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారు...
మైదుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, వైసిపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారి ఆధ్వర్యంలో....
వైయస్సార్ కడప జిల్లా, మైదుకూరు పట్టణం, ప్రొద్దుటూరు రోడ్డు లోని ఎస్సీసీఆర్ కళ్యాణ మండపము నందు 2021-2026 వరకు మైదుకూరు నియోజకవర్గం లో వివిధ పంచాయతీలకు సర్పంచులు గా సేవలు అందించిన వారిని ఘనంగా సన్మానించిన కడప ఎంపీ శ్రీ అవినాష్ రెడ్డి గారు, వైయస్సార్ కడప జిల్లా వైసీపీ అధ్యక్షులు శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కడప జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ముత్యాల రామ గోవిందరెడ్డి గారు, మాజీ వ్యవసాయశాఖ సలహాదారులు శ్రీ ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి గారు, మాజీ ఉద్యానశాఖ సలహాదారులు శ్రీ సంబటూరు ప్రసాద్ రెడ్డి గారు, దువ్వూరు ఎంపీపీ జయచంద్రారెడ్డి గారు, జడ్పిటిసి కృష్ణయ్య గారు, పలువురు ఎంపీపీలు, జడ్పిటిసిలు మరియు వైసిపి ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్న వైయస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ ఆర్. రమేష్ యాదవ్ గారు....

# ప్రాణంతకమైన సైనేట్ వాడకం మానవాళికి పెనుముప్పు

**మైనింగ్ పరిసర ప్రాంతాలలో గాలి,నీరు,నేల పూర్తిగా కలుషితం.**

**నీరు,భూమి కలుషితంతో కనుమరుగవుతున్న పండ్ల తోటలు.**

**ఆందోళనలో రైతులు,ప్రజలు.**

**జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లకు వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి గీత మాధురి,బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి.**



**తుగ్గలి:** ఉదయం ప్రతినిధి ప్రాణాంతకమైన సైనైట్ వాడకం మానవాళికి పెనుముప్పని, మైనింగ్ కార్యకలాపాల వలన కాలుష్యం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి గీత మాధురి,బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి లు మంగళవారం రోజున వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులతో వారు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ మైనింగ్ వారు జొన్నగిరి,బొల్లవానిపల్లె, పగిడిరాయి గ్రామాల పరిధిలో బంగారు వెలికి తీయుటకు అక్కడ ఫ్యాక్టరీను ఏర్పాటుచేసి మైనింగ్ పనులను ప్రారంభించారని,ఈ మైనింగ్ పనులలో భాగంగా వెలికితీసిన బంగారం శుద్ధి చేయడానికి ప్రాణాంతకమైన సైనైట్ వంటి రసాయనాలను వాడడం ద్వారా చుట్టూ ఉన్న భూగర్భ జలాలు,గాలి, భూమి కలుషితం అవుతున్నాయని వారు మంత్రులకు తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో అక్కడ గ్రామాలు ఖాళీ చేయవలసిన పరిస్థితి ఉందని,ఇప్పటికే అక్కడి గ్రామాలలో క్యాన్సర్,కిడ్నీ మరియు అంతుచిక్కని వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని,అక్కడ కనీసం తాగునీటికి శుద్ధి జలం కూడా లేదని వారు మంత్రులకు వివరించారు. అక్కడ ఉన్న పంట భూములు పళ్ళ తోటలు బాగా దెబ్బతిన్నాయని,ప్రజలు వాయు కాలుష్యం వలన అనారోగ్యం పాలవుతున్నారని కావున వెంటనే మైనింగ్ నిర్వహిస్తున్న వారిపైన,ఫ్యాక్టరీ పైన, యాజమాన్యం ఆయన తగు తీసుకోవాలని వారు మంత్రులకు వివరించారు. ముఖ్యంగా మైనింగ్ పరిసర ప్రాంతాలలో ఉన్న పండ్ల తోటలలో భూగర్భ జలాలు కలుషితం అయి అక్కడ ఉన్న
చెట్లు చనిపోయాయని,పంటలు కూడా సరిగ్గా పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలియజేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మంత్రులను కోరారు. ఈ కార్యక్రమం బోయవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి నాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ నాగేశ్వరావు, బీజేపీ సాయి,చలపతి,రామకృష్ణ మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర గవర్నర్

**తిరుపతి ఉదయం ప్రతినిధి**

తిరుమల శ్రీవారిని మంగళవారం ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌ను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఇస్తికఫాల్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఎస్.అబ్దుల్ నజీర్ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఈవో, అదనపు ఈవోలు తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, విజివో రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులు భూసేకరణ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ డా.,ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉదయం ప్రతినిధి**




,జాతీయ రహదారులు పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-1,2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్ధంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ - 2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, రైల్వే ప్రాజెక్టు అధికారి జె ఈ ప్రభాకర్, సదరన్ రైల్వే ఈ ఈ శేఖర్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజి కండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.
ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, గీతాంజలి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, చెన్నై నేషనల్ హైవే పి డి రవీంద్రనాథ్, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి ....సిపిఎం

**దేవనకొండ మార్చి 31 ఉదయం ప్రతినిధి**



గత ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు నేపథ్యంలో భారీగా నష్టపోయిన మండల రైతాంగాన్ని ఆదుకునేందుకు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కు దేవనకొండ మండలంను కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు యూసుఫ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ గత వ్యవసాయ సీజన్ లో ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ నందు ఆగస్టు మాసం నుండి అక్టోబర్ నెల వరకు అతివృష్టి నేపథ్యంలో ఖరీఫ్ సీజన్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు ఎకరాకు 8 నుండి 10 కింటాలు రావలసిన పత్తి మూడు నాలుగు క్వింటాలకే పరిమితమైందని అదేవిధంగా ఇతర వాణిజ్య పంటలు, వేరుశనగ, కంది ,ఆముదము జొన్న, మొక్కజొన్న వంటి పంటల దిగుబడి భారీగా పడిపోయిందని పెట్టుబడులు మాత్రం వేలకు వేలు పెట్టి దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని కావున ప్రభుత్వం స్పందించి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువకు నుండి సాగునీరు వస్తున్న పంట కాలువలు లేని నేపథ్యంలో రైతులందరికీ సాగునీరు రావడంలేదని ఇది ప్రభుత్వం గమనించాలని ఆయన కోరారు వాస్తవ పరిస్థితుల్లో గమనించి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు కౌలుట్ల, మార్కండేయులు , జయ రాముడు, చిన్న కౌలుట్లయ్య, రామాంజనేయులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు..

# తొట్టంబేడు మండలం పూడి ఎస్టీ కాలనీ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలి!

**గిరిజనుల డీకేటి పట్టా భూమి 2.79 ఎకరాలు అగ్రవర్ణాలు కబ్జా నుండి ప్రతిఘటించిన ఏపీ గిరిజన సంఘంబి కెవిపిఎస్!!**

**కబ్జాకు గురైన గిరిజన భూములో 'టెంకాయ చెట్లు' నాటించి ఎస్టీలకు అండగా నిలబడిన దళితబి గిరిజన సంఘాలు!!!**

**రేపు శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద "రిలే నిరాహార దీక్షలకు పిలుపు"**

**ఏపీ గిరిజన సంఘం, ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం.**

**తిరుపతి స్టాఫర్ ఉదయం ప్రతినిధి**




శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం పూడి రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెం. 150/3 లో 60 సెంట్లు 2023లో రెవెన్యూబి పోలీసులు సమక్షంలో సర్వే చేసి గిరిజనులకు స్వాధీనపరిచినప్పటికీ ఆ భూములోకి రానీయకుండా దౌర్జన్యంగా పంట సాగు చేసుకుంటున్నా అగ్రవర్ణాల పెత్తందారులను ప్రతిఘటిస్తూ.. మంగళవారం నాడు ఏపీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్, ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి ప్రసాద్, కెవిపిఎస్ నాయకులు గంధం మణి, అంగేరి పుల్లయ్య, రమణయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో గిరిజనులకు అండగా నిలబడి.. వారి భూముల్లోకి ప్రవేశించి టెంకాయ చెట్లు నాటి "ప్రతిఘటన కార్యక్రమం" చేపట్టడం జరిగింది.
ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్ కెవిపిఎస్ మండల నాయకులు గంధం మణి మాట్లాడుతూ.. తొట్టంబేడు మండలం పూడి ఎస్టీ కాలనీ భూములను కబ్జా చేసిన పెత్తందారులపై చర్యలు తీసుకొని గిరిజన భూములను వారికే స్వాధీన పరచాలని జిల్లా సంబంధిత ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. గిరిజనులకు 1987 సంవత్సరంలో గిరిజన తెగకు చెందిన ఎరుకలబి యానాది కులాలకు 30 మందికి డీ కే టిపట్టాలు ఆనాటి పాలక ప్రభుత్వం గిరిజనులకు పట్టాలు ఇచ్చిందని తెలిపారు. అదే పూడి గ్రామంలో నివాసి అయినా కంపా రాజమ్మ తండ్రి గంగయ్య పేరుతో 2.ఎకరాలు 78సెంట్లు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత 1996సం. లో చనిపోయినది. అనంతరం ఆమె రెండవ కుమారుడు అయిన కంపా గోపాల్ ఆ భూమి లోనే 70సం. రాలుగా స్వాధీనం లో పెట్టుకొని.. వరి బిమినుములు వంటి పంటలు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అయితే అదే గ్రామానికి చెందిన పముజుల నరసింహులు నాయుడు, పముజుల మాధవుల నాయుడు, జి. రత్నయ్య నాయుడు కలసి గిరిజన భూములు అయిన పూడి గ్రామం రెవెన్యూ లెక్క దాఖలా ప్రకారం సర్వే నంబర్..150/6లో 0.10 సెంట్లు,150/3లో 0.45 సెంట్లు,150/8లో 0.01 సెంట్లు, 149/4 లో 0.16 సెంట్లు, 149/8 లో 0.20 సెంట్లు, 150/12 లో 0.17 సెంట్లు, 150/11 లో 0.08 సెంట్లు, 150/5గూ లో 0.04 సెంట్లు, 143/11ఢీ లో 0.72 సెంట్లు, 149/2జ లో 0.58 సెంట్లు, 148/1ఆ లో 0.28 సెంట్లు మొత్తం విస్తీర్ణం 2 ఎకరాల 70 సెంట్లు భూమి పైన స్థానిక గ్రామస్తులు అయిన అగ్రవర్ణాలు పెత్తందారులు పై భూమి పైన కన్ను పడి.. వారికి ప్రభుత్వం ద్వారా ఎటువంటి భూమి పట్టా పాస్ బుక్కులు లేనప్పటికీ, రెవెన్యూ ఆన్లైన్ రికార్డు 1బి లో గిరిజన కులాలకు చెందిన పూర్వీకులు పేరుతో ఉన్నప్పటికీ ప్రస్తుతం వారి కుటుంబ వారసులు పేరుతో రెవిన్యూ రికార్డులో మార్చకుండా.. గిరిజన భూములు కబ్జా చేసిన గ్రామ పెత్తందారులు తమరే పై భూముల్లో వంద సంవత్సరాలుగా వ్యవసాయ సాగులో ఉన్నామని.. గిరిజనులు స్థానికులు కాదని, చనిపోయిన వారికి వారసులు ఎవరు లేరని కాబట్టి పై పట్టా పాస్ బుక్కులు రద్దుపరిచి.. రెవెన్యూ రికార్డులో సాగుదారులుగా మమ్మలను చేర్చాలని కబ్జాదారులే దరఖాస్తు పిటిషన్ వేసి గిరిజనులను కోర్టుల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేయడం దారుణమని అన్నారు. కాబట్టి పూడి ఎస్టి కాలనీ గిరిజనులకి అండగా ఏపీ గిరిజన సంఘం కెవిపిఎస్ ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిఘటన కార్యక్రమం ద్వారా కబ్జాకు గురైన భూముల్లో దిగి టెంకాయ చెట్లను నాటి గిరిజనులకు తమ భూములను స్వాధీనం చేయడం జరిగిందని,
జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపించి పూడి ఎస్టీ కాలనీ గిరిజనుల భూములను సర్వే చేసి వారి భూములను వారికే స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకువెళ్తామని న్యాయం జరగని పక్షంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద దళిత, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దశల వారి పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

# రేణిగుంటలో మిన్నంటిన గంగమ్మ ఆలయ ధర్మకర్త సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు...

**ఆధ్యాత్మికత, సేవా భావంతో పుట్టినరోజు వేడుకలు...**

**రేణిగుంట ఉదయం ప్రతినిధి**



తిరుపతి జిల్లా రేణిగుంట మండల కేంద్రంలో స్థానిక గంగమ్మ తల్లి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మికత మరియు సేవా దృక్పథం మేళవించిన ఈ వేడుకల్లో రాజకీయ శ్రేణులు, అభిమానులు మరియు రేణిగుంట ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా తొలుత రేణిగుంటలోని ప్రసిద్ధ గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, సోలా మల్లికార్జున రెడ్డికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ధర్మకర్తగా ఆలయ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, అమ్మవారి నిండు ఆశీస్సులు ఆయనపై ఉండాలని వేద పండితులు ఆశీర్వచనం పలికారు.

?మల్లికార్జున రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రేణిగుంట పట్టణంతో పాటు మండలం నలుమూలల నుండి అభిమానులు మరియు సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున ఆలయ ప్రాంగణానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం అనంతరం, అభిమానులు మరియు కార్యకర్తల కోలాహలం మధ్య సోలా మల్లికార్జున రెడ్డి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, గంగమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఉన్నంత కాలం ప్రజా సేవలో ముందుంటానని ఆయన పేర్కొన్నారు. మల్లికార్జున రెడ్డి కేవలం ధర్మకర్తగానే కాకుండా, కష్టాల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అక్కడకు చేరుకున్న పలువురు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆలయానికి వచ్చిన భక్తులకు, పేదలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు ఎనిమిది వందల మందికి పైగా ప్రజలకు రుచికరమైన భోజనాలను వడ్డించారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఉత్సాహంగా ఈ అన్నదాన సేవలో పాల్గొని అందరికీ భోజన సౌకర్యం కల్పించారు. మొత్తానికి రేణిగుంటలో సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం

# ప్రగతి పథంలో తుడా!!



**డాలర్స్ దివాకర్ రెడ్డి మార్క్ అభివృద్ధి!!**

**తిరుపతి ఉదయం ప్రతినిధి**

ఆధ్యాత్మిక నగరి తిరుపతి ముఖచిత్రాన్ని మార్చడంలో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తనదైన ముద్ర వేస్తున్నారు. సుమారు మూడు దశాబ్దాలుగా పరిష్కారం కాని శెట్టిపల్లి భూ సమస్యను అత్యంత చాకచక్యంగా పరిష్కరించి, రైతు కుటుంబాల కళ్లలో ఆనందాన్ని నింపారు. చట్టపరమైన చిక్కులను తొలగించి, రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు కల్పించడంలో ఆయన చూపిన చొరవ, ఒక నాయకుడికి ఉండాల్సిన చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక సమస్య పరిష్కారం కాదు, దశాబ్దాల తరబడి నలుగుతున్న ఒక సామాజిక చిక్కుముడిని విప్పిన సాహసోపేత నిర్ణయం.

**పర్యావరణ హితం.. అవిలాల చెరువు పునరుజ్జీవం**

నగర విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు దివాకర్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన అవిలాల చెరువును అద్భుతమైన ఎకో-టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఆయన శ్రీకారం చుట్టారు. కేవలం పూడికతీత పనులకే పరిమితం కాకుండా, ఆధునిక వాకింగ్ ట్రాక్స్, సుందరమైన పార్కులు, పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతులను కల్పిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా అటు భూగర్భ జల మట్టం పెరగడమే కాకుండా, తిరుపతి ప్రజలకు ఒక అద్భుతమైన "గ్రీన్ లంగ్ స్పేస్" అందుబాటులోకి రానుంది.

**మౌలిక సదుపాయాల విప్లవంబిమాస్టర్ ప్లాన్ రోడ్లు**

నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. జీ.వో. ఆర్ టి. నెంబర్.145, 168 ద్వారా నిధుల సమీకరణ చేస్తూ, రికార్డు స్థాయిలో 80 అడుగుల వెడల్పుతో ప్రధాన రహదారులను పూర్తి చేస్తున్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను జీ.వో.ఎంఎస్.నెంబర్210 ప్రకారం నిధులు విడుదల చేయించి, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పనుల్లో నాణ్యతను పెంచుతున్నారు. దీనివల్ల తిరుపతి నగరం ఒక క్రమబద్ధమైన రీతిలో విస్తరిస్తూ విశ్వనగరంగా ఎదుగుతోంది.

**విలీన గ్రామాల అభివృద్ధి రూ.150 కోట్ల సంక్షేమం**

అభివృద్ధిని కేవలం నగరానికే పరిమితం చేయకుండా, తుడా పరిధిలోని విలీన గ్రామాలకు సైతం విస్తరింపజేశారు. ప్రభుత్వ ఉత్తర్వు జీ.వో. 42 ప్రకారం సుమారు రూ.150 కోట్లతో పల్లెల్లో డ్రైనేజీ, తాగునీరు, కనీస మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపట్టారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం పట్టణ స్థాయి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఆయన పాలన సాగుతోంది. సామాన్యుడి అవసరాలను గుర్తించి, వాటిని జీవోలుగా మలిచి, అమలు చేయడంలో దివాకర్ రెడ్డి తనదైన వేగాన్ని ప్రదర్శిస్తున్నారు.

**పారదర్శక పాలన - సామాన్యుడికి సొంతింటి కల**

రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతను పెంచుతూ అక్రమ లేఅవుట్లకు అడ్డుకట్ట వేశారు. జి. ఓ. ఎం ఎస్.నెంబర్. 116 నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే ప్లాట్లు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. గడిచిన ఏడాది కాలంలోనే రూ.500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు జీవోల సాక్షిగా ఆమోదం ముద్ర వేయించి, ప్రతి రూపాయికి జవాబుదారీతనంగా నిలిచారు. జి. ఓ.ఆర్టి.నెంబర్. 88 ద్వారా పార్కుల సుందరీకరణ చేపడుతూ తిరుపతిని ఒక స్వచ్ఛమైన గ్రీన్ సిటీగా మార్చడంలో దివాకర్ రెడ్డి చూపుతున్న విజన్ భవిష్యత్తు తరాలకు బలమైన పునాది కానుంది.

# సమయానికి తెరుచుకోని అంగన్వాడీ కేంద్రాల తలుపులు!

**సమయ పాలన పాటించని అంగన్వాడి కేంద్రాలు! కన్నెత్తి చూడని అధికారులు!**

**ఉదయం ప్రతినిధిమార్చి 31 సి.బెళగల్**



మండల పరిధిలోని కొత్తకోట సెక్టార్లో 32 అంగన్వాడి కేంద్రాలు ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, వేసవి కాలంలో ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అంగన్వాడి కేంద్రాలు పనిచేయాలని,ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇందుకు విరుద్ధంగా కొత్తకోట సెక్టార్ లోని పలు గ్రామాల అంగన్ వాడి కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి ఆయాలు కానీ,అంగన్వాడీ కార్యకర్తలు కానీ,ఏమాత్రం సమయపాలన పాటించడం లేదు. వివరాల్లోకి వెళితే పలదొడ్డి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం సమయం దాటినా కూడా అంగన్వాడి కేంద్రాన్ని తెరవని పరిస్థితి నెలకొంది. అదేవిధంగా ముడుమాల గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడి కేంద్రాలలలో,ఒక్కటి కూడా తెరవకపోవడం గమనార్హం. అదేవిధంగా ఈర్లదిన్నే గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాల్లో కేవలం అంగన్వాడి ఆయాలు మాత్రమే కనిపించగా,అంగన్వాడి కార్యకర్తలు ఇద్దరు అంగన్వాడి కేంద్రాలకు సమయానికి హాజరు కాలేదు. కే సింగవరం గ్రామంలో మరో వింత చోటు చేసుకుంది. ఆ గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఆయా మాత్రమే ఉండగా, అంగన్వాడీ కార్యకర్త మాత్రం సమయం దాటినా కూడా ఏమాత్రం విదులకు హాజరు కాలేదు,

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.